


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
T/TG/2024/1225/9690/1229

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931

సంపుటి : 02 సంచిక : 04 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం, జనవరి 26, 2025 , పేజీలు - 8 వెల 4/-

## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు

# శ్రీకారం

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమిక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు



**హైదరాబాద్,సూర్య న్యూస్:** గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమిక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మిగతా 2లో...




## లక్ష్యం దిశగా దేశం

# పయనం

- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. వివరాలు 2లో



### అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమి తులైన నలుగురు అదనపు న్యాయమూ ర్తులు ప్రమాణస్వీకారం చేశారు. వివరాలు 2లో




### ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. వివరాలు 2లో

## భారత గణతంత్ర దినోత్సవ వేళ

# పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం




**న్యూఢిల్లీ,సూర్య న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో మిగతా 2లో...

## పండగ వాతావరణంలో

# పథకాల ప్రారంభం

- మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత
- గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



**హైదరాబాద్,సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మిగతా 2లో...

### ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

- రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం
- భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు

**న్యూఢిల్లీ,సూర్య న్యూస్:** ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మిగతా 2లో...



### రైతుల ఆత్మహత్యలపై

# స్పందనేది

- ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా

- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వివరాలు 2లో



### కమిషన్ ముందుకు

## ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

- పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా
- టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా
- పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ ఛైర్మన్ ఘోష్

ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. వివరాలు 2లో



### సనాతన ధర్మం ఓ

# మహావట వృక్షం

- దానిని చిన్నచిన్న పాదలతో పోల్చలేం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**ప్రయాగ్‌రాజ్,సూర్య న్యూస్:** సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పొల్చరాదని సూచించారు.మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. 'మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి' అని అన్నారు. మిగతా 2లో...

# కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి



### నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

**హైదరాబాద్,సూర్య న్యూస్:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మిగతా 2లో...

### తాజ్‌మహల్

## ప్రేమికులకు శుభవార్త

ఎంట్రీ ఫీజు లేకుండానే ఉచిత ప్రవేశం



వివరాలు 2లో

# రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

## ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా
## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలుం




**హైదరాబాద్,జనవరి25:**రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నది. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదాం. అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తాజ్‌మహల్ ప్రేమికులకు శుభవార్త

## ఎంట్రీ ఫీజు లేకుండానే ఉచిత ప్రవేశం



న్యూఢిల్లీ,జనవరి25**సూర్య న్యూస్** :ప్రేమ సౌధం తాజ్ మహల్‌ను వీక్షించాలనుకునే పర్యాటకులకు గుడ్‌న్యూస్. వరుసగా మూడురోజుల పాటు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించకుండానే ఉచితంగానే ప్రవేశం కల్పించనున్నారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ 370వ ఉర్సు సందర్భంగా ఈ అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 26 నుంచి 28 వరకు మూడురోజుల పాటు ఉర్సు జరుగనున్నది. ఈ సందర్భంగా పర్యాటకులకు ఉచితంగా తాజ్ మహల్ అందాలను వీక్షించే అవకాశం కల్పించారు. ఏటా షాజహాన్ వర్ధంతి సందర్భంగా ఉర్సు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో మూడురోజుల పాటు పర్యాటకులు తాజ్ అందాలను చూసి అనుభూతి చెందే అవకాశం దక్కనున్నది. అదే సమయంలో సందర్శకులు షాజహాన్‌తో పాటు ముంతాజ్ ఒరిజినల్ సమాధులను చూసేందుకు వీలుంటుంది. ఇతర సమయాల్లో సందర్శకులకు ఈ అవకాశం ఉండదు. ఉర్సు సమయంలోనే ప్రత్యేకంగా అండర్‌గ్రౌండ్ ద్వారాలను తెరుస్తారు. ఈ సమయంలోనే పర్యాటకులకు షాజహాన్, ముంతాజ్‌ల సమాధులను చూసే అవకాశం వస్తుంది. ఉర్సు తొలిరోజు సమాధులను శుద్ధి చేసి ప్రార్థనలు చేస్తారు. రెండోరోజు సుగంధ ద్రవ్య పరిమిళాల వేడుకలు జరుపుతారు. అలాగే ఖవ్వాలీ జరుగుతుంది. 28న ఖురాన్వానీ, ఖుల్ కార్యక్రమాలు నిర్వహించి చాదర్‌ను అలంకరిస్తారు. మొదటి చాదర్‌ను ఉర్సు కమిటీ అందజేస్తుంది.

# భారత గణతంత్ర దినోత్సవ వేళ

అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

పద్మ అవార్డులు వచ్చింది వీరికే..జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగానరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్తపి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడుఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడుహరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడుజుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్తవిలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులురాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడుసురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడులిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్య సమరయోధురాలుగోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్‌మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడుభీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాటపర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత
విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం
చైత్రం దేవ్‌చంద్ పవార్, మహారాష్ట్ర, పర్యావరణ పరిరక్షణ

# కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు.సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

**హైదరాబాద్,జనవరి25:** ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది.

# లక్ష్యం దిశగా దేశం పయనం

## ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
## విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
## జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,జనవరి25:**ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ÷ాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ÷ాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామఏ న్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

# అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం




**హైదరాబాద్,జనవరి25:**తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

# పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

**హైదరాబాద్,జనవరి25:** ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

# సనాతన ధర్మం ఓ మహావట వృక్షం

విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. ' సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది' అని తెలిపారు. గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

# ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

### - టాటా ఏసీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25:** రోడ్డుపై నిలిపి ఉన్న టాటా ఏసీ వాహనాన్ని వెనకనుండి ద్విచక్ర వాహనం ఢీకొట్టగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చింతపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం 7-00గంటల సమయంలో టిజి 07ఎ 1071 నెంబరు గల హెూండా షైన్ ద్విచక్ర వాహనం పైన ఖానాపూర్ మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీను తండ్రి వీరయ్య వయస్సు. 50 వృత్తి. వ్యవసాయం.ఖనాపూర్ గ్రామం , డిండి మండలం అను వ్యక్తి హైదరాబాదు నుండి మల్లేపల్లి వైపు వెళ్తుండగా నసర్లపల్లిశివారులో మూల మలుపు దాటగానే ఎపి 29 టి ఏ 7015 నెంబర్ గల టాటా ఏసీ వాహనాన్నీ డ్రైవర్ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా రోడ్డు పక్కననిలిపి ఉండటంతో వెనుక వైపు నుండి ఢీకొట్టగా తలకు తీవ్ర గాయమై రక్తస్రావంతో తాటికొండ శ్రీను అక్కడక్కడే మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య తెలిపారు.

# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25**

చింతపల్లి మండల మైనార్టీ సోదరుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని శనివారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను కలిసిన మైనారిటీ నాయకులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాలునాయక్ మైనారిటీ సంక్షేమం, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నిధులను పూర్తిగా వినియోగించి మైనారిటీల అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. మైనారిటీ సంక్షేమానికి షాదీముబారక్, మసీదుల నిర్మాణం, మరమ్మతులు, ఇమాంలకు పారితోషికం, స్వయం ఉపాధి పథకాలు, మైనారిటీ గురుకులాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని వారి జీవితాలను మెరుగుపర్చుకోవాలని అన్నారు. మైనారిటీ సంక్షేమ పథకాల అమల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, జామా మజీద్ కమిటీ అధ్యక్షులు సలీం పాషా, కమిటీ సభ్యులు నజీరుద్దీన్, రషీద్, ఖాజా మొహియుద్దీన్, బాబు జాని, మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రియాజ్ పాషా మాజీ ఉపసర్పంచ్ సలీం గోవిందు యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సదానందం , ఖలేద్, యాసీన్ బాబా జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అభినందనలు తెలిపిన ఆర్ నాగేశ్వరరావు నాయక్ ప్రధానోపాధ్యాయులు



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 25** ప్రతిభ కనబరిచినప్పుడే గుర్తింపు వస్తుంది విద్యలో విద్యార్థులు వారిలో దాగి ఉన్నటువంటి సృజనాత్మక విద్యను వెలికి తీసి ప్రతిభ కనబరిచినప్పుడే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. ఈనెల 24వ తేదీన జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కార్యాలయం లో డ్రగ్స్ మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా జిల్లాస్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించినటువంటి ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి నలుగురు విద్యార్థులు పాల్గొనగా ఇందులో ముగ్గురు విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసంలో జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచగా, పాఠశాలకు చెందిన మహిమ నిషాద్, అలేఖ్యలు వ్యాసరచన, పాటల పోటీల్లో జిల్లా ద్వితీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు, ఆర్. నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, జాను నాయక్, శ్రీధర్,బాలాజీ, అంజయ్య, సరస్వతి, సువర్ణ, అనురాధ, స్వాతి, కవిత, ప్రభావతి, గీతాంజలి, నీరజ, రాధిక, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

### కొండమల్లేపల్లి మండల ఏవో జానకి రాములు



**కొండమల్లేపల్లి, సూర్యటుడే న్యూస్ జనవరి 25** కొత్తగా పట్టా పాస్ బుక్ లు పొందిన రైతులు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని కొండ మల్లేపల్లి ఏవో జానకి రాములు కోరారు. 01-01-2025 తేదీ లోపు పట్టా పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు ఫారం,పట్టాదారు పాస్బుక్, ఆధార్, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్లో కొండ మల్లేపల్లి రైతు వేదికలో ఏఈఓ లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా నాగార్జున మోడల్ స్కూల్

# 30వ వార్షికోత్సవ వేడుకలు

- క్రమశిక్షణ, నిబద్ధతతో విజయం
- విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత
- పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఎ సాధించిన విద్యార్థులకు నగదు, మెమొంటోలు అందజేత
- అంతర్జాతీయ ప్రమాణాలతో మేడ్చల్ లో నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్





**ఎల్ బి నగర్, సూర్య న్యూస్ :**భవిష్యత్తులో ఎలాంటి సవాళ్ల నైనా ధైర్యంగా ఎదుర్కొనే విధంగా నేటి చిన్నారులను సిద్ధం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు , తల్లిదండ్రులపై ఉందని సినీ హీరో కార్తికేయ అన్నారు. సాగర్ రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ 30వ వార్షికోత్సవాన్ని బి.యన్ రెడ్డి నగర్ లోని బీడీ రెడ్డి గార్డెన్ లో శనివారం నిర్వహించారు. వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హీరో కార్తికేయ మాట్లాడుతూ చిన్నచిన్న ఓటములకే నేటి యువత ఆత్మ న్యూనతాభావంలోకి వెళ్లిపోతున్నారని అన్నారు. టాలెంట్ ప్రతి ఒక్కరిలో ఉంటుందని కానీ ఎవరైతే క్రమశిక్షణ, నిబద్ధతతో కృషి చేస్తారో వారు మాత్రమే ఆయా రంగాలలో విజయం సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. తమ పిల్లలను



తల్లిదండ్రులు వేరే పిల్లలతో పోల్చవద్దని, చిన్నారుల దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించినప్పుడే వారు విజయం సాధిస్తారని కార్తికేయ అన్నారు.నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ .....విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల తమ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. తమ పూర్వ విద్యార్థులు పలువురు ప్రతిష్టాత్మకమైన ఐఐటి, మెడిసిన్ వంటి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారని ఆయన





తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన తమ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పలు పతకాలు సాధించినట్లు విఠల్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండు విద్యా సంవత్సరాలలో పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఎ సాధించిన మొత్తం 32 మంది విద్యార్థులకు మెమొంటోలతో పాటు ఒక్కొక్కరికి పది వేల రూపాయల నగదు పురస్కారం అందజేశారు.అంతర్జాతీయ ప్రమాణాలతో మేడ్చల్ లో నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించినట్లు విఠల్ రెడ్డి తెలిపారు.వార్షికోత్సవంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు పలువురిని విశేషంగా ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి.రజినీ విఠల్ రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, సీ ఏ వో ఏ. శేషారావు, పాఠ శాల ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ రావు, ఇన్చార్జిలు, ఉపా ధ్యాయులు, అధికసంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గిరిజన గురుకులాల ఆర్ సి ఓ ను సస్పెండ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్

**కొండమల్లేపల్లి, సూర్య టుడే న్యూస్ జనవరి 25**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాల శితలీకరణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షనత జరిగిన సమావేశం లో ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ హాజరై మాట్లాడుతూ నల్లగొండ జిల్లా గిరిజన గురుకులాల్లో ఇటీవల కాలంలో జరిగిన అక్రమ ఉద్యోగుల నియామకలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు.పది రోజు క్రితం దామరచర్ల మండలం గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలల్లో ల్యాబ్ అసిస్టెంట్ ఎలాటి ఆదేశాలు లేకుండా జాబ్ ఎక్కిన దాని గురించి పత్రికల్లో వచ్చిన అధికారులు మందలించి విధుల్లోకి రావద్దని చెప్పిన వారిని జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండా తాము ఆడిందే ఆట పాడిందే పాట అంటూ నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నల్లగొండ జిల్లా గిరిజన గురుకులాల ఆర్ సి ఓ, రాష్ట్ర గిరిజన గురుకులాలలో వున్న అధికారులు కనీసం ఖాళీ గా వున్న ఉద్యోగాల పై ఎలాంటి పత్రిక ప్రకటనలు లేకుండా శాంక్షన్ పోస్టు లేకుండా కనీసం గత ప్రభుత్వం నూతన కళాశాల ను అప్గ్రేడ్ చేసిన కళాశాల కు సంబంధించిన ఎలాంటి జోవో విడుదల చేయకుండా ల్యాబ్ అసిస్టెంట్ పోస్టుల ను ఆర్ సి ఓ నింపడం వెనుక ఉన్న మతలబు ఏమిటో గిరిజన గురుకులాల ఆర్ సి ఓ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండ ఆర్ సి ఓ గత 10 రోజుల క్రితం విధుల నుండి తొలగించిన వారి భర్తతో మరో గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తో




కలసి కనీసం కలెక్టర్ ఆదేశాలులేకుండా ఏలాంటి ఆర్డర్ కాపీ ఇవ్వకుండా ఫోన్లో ప్రిన్సిపల్ ని జాయిన్ చేసుకోండని చెప్పడం జరిగింది.జిల్లాలో ప్రస్తుతం వున్న గిరిజన గురుకులాల ఆర్ సి ఓ వచ్చిన తర్వాత నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో ముగ్గురుని ఔట్సోర్సింగ్ ద్వారా వర్కర్ పోస్టులు నింపడం జరిగింది. అవంతిపురం గురుకుల బాలుర పాఠశాలలో మరొక పోస్టును ఇలా అడ్డగోలుగా అక్రమ ఉద్యోగాలు పెడుతున్న గిరిజన గురుకుల ఉన్నత స్థాయి అధికారులపై మరియు నల్గొండ జిల్లా గిరిజన గురుగులాల ఆర్సిఓపై సమగ్ర విచారణ జరిపించి సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని అన్నారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పునుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగా వెంకటేష్, దున్న రవి, ఇద్దిరాములు, రాకేష్, చరణ్, రాజేష్, రాము తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాల నూతన భవనం ప్రారంభం

### ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలు

**తుర్కయంజాల్, సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలు పాటించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. ల్. 104.00 కోట్లు తో నూతనంగా నిర్మించిన భవనాన్ని చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, వైస్ చైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ లతో కలిసి మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ . విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసింది తానేనన్నారురాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, పెన్షన్లు అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి,కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, నాయకులు కొంతం వెంకటరెడ్డి (జానీ), బొక్క వంశీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్, డా.రాగ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ షాదిఖానా నిర్మించాలి

**ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన మైనార్టీ నాయకులు**



**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ (జనవరి 25)** కేశంపేట మండలం లో శనివారం పలు అభివృద్ధి పనుల కోసం నిర్దవెల్లి గ్రామంలో భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో మైనార్టీ షాదిఖాన( కమిటీ) నిర్మాణం కొరకు నిధులు, భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు. మైనార్టీ అధ్యక్షులు ఎండి మక్బూల్, జబ్బర్ ఖాన్ , జాహేద్ , హఫీజ్ ఖాన్ , అమెర్ , గఫార్, సిరజ్, ఖాజా, అజహర్, వహీద్, శౌకత్, శాబోద్దీన్ ,మోక్తర్ తదితరలు పాల్గొన్నారు..

# కొండమల్లేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గా ఎదుల ఎల్లయ్య మాదిగ



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 25**

కొండమల్లేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ ఎన్నికైన సందర్భంగా కొండమల్లేపల్లి చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో చింతకుంట్ల మాజీ సర్పంచ్ శ్రీను ఎమ్మార్పీఎస్ నాయకులు పంది సాయిలు, ఎదుల కిరణ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మోయిన్ పాషా, కొర్ర యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు, భవనాల నిర్మాణాలకు శంఖుస్థాపనలు

**తెలంగాణ రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్**



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్, జల్ పల్లి మున్సిపాలిటీలలో,మహేశ్వరం మండలం, కందుకూరు మండలంలో భూగర్భ వరద నీటి పైపు లైను, ఎస్సీకమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు, స్మశాన వాటికకు వెయిటింగ్ హాల్ నిర్మణాలకోసం రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారంశంకుస్థాపనలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కి సంబంధించి రోడ్లు, మరియు కావాల్సినబడ్జెట్ ను ప్రభుత్వం నుండి సహకారం అందించే విధంగా మా ప్రభుత్వంఅందిస్తుందని తెలిపారు. రోడ్లను, నగరాలను అభివృద్ధి చేయడానికి మాప్రభుత్వం సహాకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు.రాష్టంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జిల్లాలోమహేశ్వరం నియోజకవర్గంను సమస్య లేని మహానగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ అర్డీఓ, మహేశ్వరం ఎమ్మార్వో, కందుకూర్ఎమ్మార్వో, మీర్పేట్ మున్సిపల్ కమీషనర్, జల్ పల్లి మున్సిపల్ కమీషనర్,సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# దైవభక్తి ఎంతో గొప్పది

**: రంగయ్య గౌడ్**



**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ (జనవరి 25):** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లోని మధిలాపూర్ గ్రామ పరిధిలోని మంగళగడ్డ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ మరియు శ్రీ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయంగా మధురాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు జ్యోతి రంగయ్య గౌడ్ 51, 000 విరాళం చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా రంగయ్య గౌడ్ మాట్లాడుతూ.. దేవుడు ఎంతో గొప్పవాడు ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలని అన్నారు. దేవాలయ నిర్మాణాల వలన ప్రజలలో ఆధ్యాత్మిక భావం పెరిగి, భగవంతునిపై నమ్మకం కలిగి, హింస ప్రేరణ తగ్గి, అందరి మధ్య సన్నిహిత భావం పెరుగుతుందని అన్నారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా విరాళం ఇచ్చిన దాతను దేవాలయ నిర్వాహక కమిటీ అభినందిస్తూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తండవాసులు గోపాల్ నాయక్, జైహింద్ నాయక్, అంబదాసు నాయక్, భాస్కర్ నాయక్, రాజేందర్ నాయక్, వెంకటేష్ నాయక్, భాస్కర్ నాయక్, ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.

# కేశంపేట్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ (జనవరి 25):** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తు, మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండలం లోని బైరా?న్ పల్లి, కొత్తపేట, నిర్ధవెల్లి, తొమ్మిదిరేకుల,సుందరపూర్ గ్రామాల్లో సుమారు 88లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. బైరా?న్ పల్లి, గ్రామం లో ఎంజిఎన్ఆర్ఎస్ నిధులు తో నిర్మించే అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపేట గ్రామం లో సర్వ శిక్ష అభియాన్ ద్వారా నిర్మిస్తున్న తరగతుల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిర్ధవెల్లి, తొమ్మిది రేకుల, గ్రామలలో ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించే భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. సుందరాపూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్జి ఎస్ నిధులతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. రైతులను ఆదుకోవాలని సంకల్పంతో రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజులలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆజాంమాలి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కరుణాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిప్పల శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, నాయకులు శ్రవణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బిసా కరుణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, గిరి యాదవ్, పల్లె ఆనంద్, సురేష్ రెడ్డి, తైదా పర్వతాలు, కోడూరు రాములు, గ్యారా సురేష్,నరసింహులు, వెంకటే, వెంకటేష్, దర్శన్, మల్లేష్ యాదవ్, భీమయ్య, నగేష్, కృష్ణ చంద్రయ్య, చంద్రా రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి వివిధ గ్రామాలకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్నికల్లో

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25**

ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా భారత ప్రధానఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ గారి సందేశం వినిపించారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన భారత దేశం ప్రపంచంలో అతి పెద్దదైనప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఎన్నోదేశాలకు దిక్సూచియై వెలుగొంతున్నదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంతోవిలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ఓటు హక్కువిలువ మనతోపాటు, మన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, మన తోటి వారికితెలియజేయలన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు

కావడంతో పాటు, యువత ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనిసూచించారు. ఓటు మన చేతిలో ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకొని మంచిపాలకులను ఎన్నుకోవడం ద్వారా మన పరిస్థితులు బాగుంటాయని అన్నారు. మన ఓటునుతాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనభవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో మనమందరం బాధ్యతగా పాల్గొని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజనలైన వై. కీరవాణి, డి. శ్రీదేవి, తులసి, కె.నాగచంద్రిక దేవి లను కలెక్టర్ సత్కరించారు. ప్రజాస్వామ్యములో ఓటర్ల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో పాల్గొని విజేతలుగా నిలచినవిద్యార్థులైన అశ్విని బాయి (10వ తరగతి విద్యార్థి జెడ్ పి హెచ్ ఎస్ చెన్నారెడ్డిగూడ), ఎ. స్నోహిత్, (10వ తరగతి ఇర్విన్), సద్దాం ఖాన్ (10వతరగతి జెడ్ పి హెచ్ ఎస్ కొత్తూరు) లకు, ఎన్నికల్లో పని చేసిన 8 నియోజకవర్గాల బిఎల్ఓ లకు అవార్డులను కలెక్టర్ అందజేశారు. యువ ఓటర్లుగా తమ పేర్లను నమోదుచేసుకున్న పోలే మానస, దూస కీర్తన, ఎమ్.దివ్య, కంబం ఉదయ్ కుమార్, గోల్కొండరామకృష్ణ, భరత్, కేతవత ఆకాష్ లకు ఓటర్ కార్డులను అందజేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపైవిశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాతప్రశాంతి ఎన్నికల వైభవాన్ని నిలబెడతామని మతం కులం వర్గం భాష ఎటువంటి ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖలఅధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లాగ్రామీణాభివృద్ధి పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల

అధికారులు, ఉద్యోగులు, ఎన్.సి.సి. విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**లిదేవరకొండ నియోజకవర్గ ప్రజలకు**
**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు**

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25**గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందని దేవరకొండ మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతలకు



నివాళులర్పిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించేందుకు తోడ్పడిన గొప్ప భక్తులందరి స్మారక దినోత్సవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాధికారం భారత దేశ ప్రధాన లక్షణమని అన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సాంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శిచడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశం యొక్క గొప్పతనమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత పౌరుల విశ్వమానవతత్వానికి, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రాపంచిక దృక్పథానికి ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. పలు రకాల వేష భాషలు, ప్రాంతాలు, నైసర్గిక స్వరూపాలతో కూడిన భారత దేశం రాష్ట్రాల సమాఖ్యగా ఏకత్వాన్ని ధృఢంగా కొనసాగించడం గర్వకారణమన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో నెంబర్ వన్ చేసి తీరుతా

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**22వ వార్డులో 20లక్షల నిధులతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ జనవరి 25 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో షాద్ నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీలోని 22వ వార్డు రతన్ కాలనీ లో శనివారం స్థానిక కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో 20 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల అభివృద్ధి పనుల కోసం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు స్థానిక కౌన్సిలర్ నడికుడా సరిత యాదగిరి యాదవ్ శాలువా పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల ప్రేమాభిమానాన్ని సంపాదించుకున్న స్థానిక కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ ను అందరి సమక్షంలోఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు, నడికూడ యాదగిరి యాదవ్ తిరుపతి రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్, ముబారక్, అనమోని నరసింహులు యాదవ్, నల్లమోని శ్రీధర్ , వెంకటేష్ యాదవ్ , మహమ్మద్ యునిస్,అర్జున్ లక్ష్మణ్, విజయ్, మంగలి సురేష్,సుంకం నరసింహులు, కింది భాయ్ మహేందర్, ప్రశాంత్, ఎండి వాహబ్ ఖాన్,పెంటారెడ్డి,ఆరిఫ్, కుమార్ రామచంద్రయ్య, మంగలి రాజు, రవి, రాజేష్, మహిళలు లావణ్య, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి



## 5కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డికి వీడ్కోలు సమావేశం.



**ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 25** ఆదిభట్ల మున్సిపాలిటీలో శనివారంరోజు ఆదిభట్ల లోని అన్ని వార్డులలో 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పను లు పూర్తయిన వాటికి స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రారంభోత్సవాలు చేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. అనంతరం మున్సి పల్ కార్యాలయంలో చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. దశలవారీగా ఈ యొక్క పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సూచించారు. అనంతరం చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదిభట్ల కమిషనర్ బాలకృష్ణ, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కో ఆప్షన్ నెంబర్, కౌన్సిలర్ల అందరినీ శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ కామన్న యాదగిరి,కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్, వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా ఎలిమినేటి నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరణ

## - నూతన కార్యవర్గం కష్టపడి పని చేయాలి : జిల్లా అధ్యక్షులుబొక్క నర్సింహారెడ్డి





**తుర్కయంజాల్, సూర్య న్యూస్ :**దేశంలో ప్రధాని మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగుస్థాయికి చేరవేసేందుకు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డిఅన్నారు.

బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎలిమినేటి నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబలహీనవర్గాల నుంచి వచ్చిన మోదీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీదని పునరుద్ఘాటించారు దేశంలో బీజేపీలో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీజేపీకి మెజార్టీ ఓట్లు వచ్చాయని, నూతన కార్యవర్గం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కందాల బలదేవరెడ్డి, కొంద్రు పురుషోత్తం, పలుస శ్రవణ్‌గౌడ్, అర్జున్‌గౌడ్, బండారి రణధీర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బాలకృష్ణగౌడ్, దార వెంకటేశ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ చరిత్రలో జనవరి 26కు

# ఎందుకంతటి విశిష్టత ?





**సూర్య టుడే న్యూస్: తెలంగాణ నెట్వర్క్ ఇంచార్జ్ (వెంకటేష్)**

స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన అనంతరం 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా.. 1950వ దశకంలోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు. వ్యాపారంకోసం మనదేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి భారతావనిలోని పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకుని... దేశంలోని అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పట్టుసాధించారు. అనేక రాజ్యాలు, సంస్థానాలుగా ఉన్న భారతావనిని.. విభజించు పాలించు విధానం అవలంభించి.. అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకుపైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన, మాన ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి.అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు.లాహెూర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది.నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా.. మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు.జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. ఆ రోజున భారత్ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌ను నియమించారు.రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది.భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ, అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది.ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం వేళ గణతంత్ర పరేడ్‌కు పోటీగా అదేరోజున సాగు చట్టాలకు వ్యతిరేకంగా భారీఎత్తున రైతుల పరేడ్ నిర్వహించడం గమనార్హం. ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రంలో రైతులు, కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆ రోజు స్వాతంత్ర్యం తెచ్చిందీ రైతులే.. ఈ 74 ఏళ్ల స్వతంత్ర భారతం యొక్క మనుగడను కాపాడుతున్నదీ రైతులే అని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు. ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన పాత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్ వరకూ ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వీదేశీ పాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## ఘనంగా శ్వేతా- రవీందర్ రెడ్డి వివాహదినోత్సవ వేడుక



**నాంపల్లి సూర్య టుడే న్యూస్ జనవరి 25**
నాంపల్లి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుక శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని తన నివాసం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని దంపతులను పూల దండ,శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేయించారు .ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ఎస్ టి సెల్ అధ్యకులు సపవత్ సర్దార్, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ బల్గురి విష్ణువర్ధన్,నాంపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు యండి జహంగీర్ , నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు,మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కార్యదర్శి టేకులపల్లి లింగుస్వామి, బి ఆర్ ఎస్ మండల నాయకులు జెల్లల సైదులు,రాపోతు సత్యనారాయణ,విరమల్ల భిక్షం గౌడ్,సగర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మె హరిత దశదిన కార్యక్రమం

**నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**




**కొత్తూరు, సూర్య టుడే (జనవరి 25)**
మండలంలోని ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎమ్మె హరిత దశదిన కార్యక్రమం స్వగృహంలో వారి కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో మాజీ ఎంపీటీసీ వద్దే బాలయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, ఎమ్మె నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, దేశాల భీమయ్య , బుడుగు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.ఐ

## ఎస్ బి పల్లి గ్రామ ప్రజలకు 76వ, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



**జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ అంబాటి ప్రభాకర్**

**కొత్తూరు, సూర్య టుడే (జనవరి 25)** ఎందరో త్యాగమూర్తుల బలిదానమే 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు, ఎస్ బి పల్లి మాజి సర్పంచ్ అంబటి ప్రభాకర్. సూర్య టుడే తో ఆయన మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలం తోనే స్వాతంత్రం ఏర్పడ్డది. అందువల్లనే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నాం. మహనీయులందరినీ స్మరించుకుంటూ.. ఎస్ బి పల్లి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, అని ఆయన పేర్కొన్నారు.

## 139 వ నగర సంకీర్తన... హరే కృష్ణ హరే కృష్ణ



**జహీరాబాద్ సూర్య న్యూస్ జనవరి 25**
జహీరాబాద్ లో హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక శివాలయం ప్రాంగణం వద్ద 139 వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు డాక్టర్ వినోద్ ప్రభు తెలిపారు.6.15 గంటలకు హరే కృష్ణ మహా మంత్రాన్ని 108 సార్లు జపించిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహం గుండా రాంనగర్ వీధుల్లో శ్రీకృష్ణుడి కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఆ పిమ్మట శివాలయం ప్రాంగణంలో కంది మండల కేంద్రం ఇస్కాన్ ప్రతినిధుల ద్వారా భగవద్గీత శ్లోక పటనం, సత్సంగం, శ్రీ లక్ష్మీనరసింహ హారతి ఉంటాయని పేర్కొన్నారు. గత 138 వారాలుగా ప్రతి ఆదివారం ఆ ప్రతి హతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి విశేషం స్పందన లభిస్తుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## యాచారం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**యాచారం తహసిల్దార్ అయ్యప్ప**



**యాచారం సూర్య న్యూస్ (జనవరి 25):.** గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజలందరికీ యాచారం తహసిల్దార్ అయ్యప్ప శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు జనవరి 26 న యాచారం తహసిల్దార్ కార్యాలయం లో ఉదయం 8 గంటలకు జాతీయ పథక ఆవిష్కరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు జర్నలిస్టులు, మండల ప్రజలు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తాం**
**నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**
**మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధుల మంజూరు**
**అపోహలు వద్దు..అర్హులందరికీ సంక్షేమ పథకాలు**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**20 ఏండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**16 వ వార్డు అభివృద్ధికి నిరంతరం శాయ,శక్తుల కృషి**
**16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**
**తట్టిఅన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు**



**యాచారం, సూర్య న్యూస్ (జనవరి 25 ) :**
ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని వార్డులలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు తట్టి అన్నారం, పలు వార్డులలో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని మున్సిపాలిటీ, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదిలోనే వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే చిత్త శుద్ధితో నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. నిజమైన అర్హులకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.




మున్సిపాలిటీకి రూ.50 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...16 వ వార్డులో అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. సుమారుగా వార్డులో రూ.3 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల 20 ఏండ్ల కళ నెరవేర్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లెటును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఐదేళ్లు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు, వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ లో రజక చేతి వృత్తి దారుల కాలమాని ఆవిష్కరణ



**దేవరకొండ, సూర్య టుడే న్యూస్ జనవరి 25** దేవరకొండ పట్టణ కేంద్రంలోని సిపిఐ ప్రజా భవన్,పల్లా పర్వతరెడ్డి హాలులో తెలంగాణ రజక చేతి వృతిదారులు సమాఖ్య రాష్ట్ర సమితి రూపొందించిన నూతన సంవత్సరం 2025 కాలమణిని మొగిల్ల వెంగలయ్య (నియోజకవర్గ బాద్యులు )ఆధ్వర్యంలో పగిళ్ల బుచ్చయ్య అధ్యకతన శనివారం ఆవిష్కరణ చేసి వృత్తి దారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారంకోసం అన్నిశాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధిలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కందుకూరి శ్రీను, బొడ్డుపల్లి అంజయ్య, కంజాపోటి వెంకయ్య, బొడ్డు పల్లి కిష్టయ్య, గుండ్లసారం ఆంజనేయులు, బొడ్డుపల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కారం కోసం అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధిలు సహకరించాలని కోరారు.

## ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా..!

**హైదరాబాద్ :**ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది.2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

## పద్మ అవార్డులను ప్రకటించిన కేంద్రం..

**బ్రెజిల్ :**భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవా ర్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్కు చెందిన వేదాంత గురు జో నస్ మాశెట్టి, కువైట్కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు.పద్మ అవా ర్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహి త్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

## లైంగిక బంధానికి ఓకే అందుకు లైసెన్స్ కాదు.. కోర్టు కీలక వ్యాఖ్యలు!

**ఢిల్లీ:** తనపై ఆ మహిళ చేసిన అభియోగాలకు వ్యతిరేకంగా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవల కాలంలో ఏది లైంగిక వేధింపు, మరేది కాదు అనే విషయాలపై ఉన్నత న్యాయస్థానాలు పలు స్పష్టమైన ఆదేశాలు, వివరణలు ఇస్తున్న సంగతి తెలిసిందే! ఈ సమయంలో తనపై ఓ మహిళ చేసిన లైంగిక ఆరోపణలకు వ్యతిరేకంగా ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేసిన పిటీషన్ పై విచారణ చేపట్టిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## రాజీనామా ప్రచారం ఉత్తిదే.. అయోధ్య రామిరెడ్డి

**అమరావతి :**వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది.రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై వైసీపీ నేత, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి స్పందించారు. తనపై జరుగుతున్న ప్రచారం అంతా ఉత్తిదేనని ఖండించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. సోషల్ మీడియాతోపాటు ప్రధాన పత్రికల్లో పతాక శీర్షికల్లో ఈ వార్త ప్రచురితమైంది. అయితే ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డి ఈ అంశంపై శుక్రవారం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. నెక్స్ అయోధ్యరామిరెడ్డేనంటూ అంతా చర్చించుకున్నారు. అయితే తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంపై అయోధ్యరామిరెడ్డి శనివారం స్పందించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేస్తూ రాజీనామా ప్రచారాన్ని ఖండించారు.విజయసాయిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి బాగా సన్నిహితులు. దీంతోనే విజయసాయిరెడ్డి తర్వాత అయోధ్యరామిరెడ్డే రాజీనామా చేస్తారని ప్రచారం జరిగింది. వైసీపీలో టాప్ టెన్ లీడర్లలో ఈ ఇద్దరిదీ అగ్రస్థానం. దీంతో పార్టీలో కలకలం రేగింది. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి స్వయంగా ప్రకటించగా, విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డిపై ఊహాగానాలు షికారు చేశాయి. దీంతో రంగంలోకి దిగిన అయోధ్యరామిరెడ్డి తాను పార్టీని వీడేది లేదంటూ క్లారిటీ ఇచ్చారు. అయోధ్యరామిరెడ్డి రాజ్యసభా సభ్యత్వం మరో ఏడాది ఉన్నట్లు చెబుతున్నారు. తన పదవీ కాలం ఉన్నంతవరకు ఎంపీగా కొనసాగుతానని అయోధయరామిరెడ్డి తేల్చిచెప్పారు.

## కాల్పుల విరమణ ఒప్పందం.. నలుగురు మహిళా సైనికులను విడుదల చేసిన హమాస్

**ఇజ్రాయెల్:**ఇజ్రాయెల్- హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగు ణంగా తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్కు చెందిన నలుగురు మహిళా సైనికులను హమాస్ శనివారం విడుదల చేసింది. ఆ నలుగురిని మిలిటరీ యూనిఫామ్లో తీసుకొచ్చి రెడ్క్రాస్కు అప్పగించింది. అనంతరం వారిని ఇజ్రాయెల్కు తీసుకెళ్లారు. వీరిని విడుదల చేసినందుకు గానూ ఇజ్రాయెల్ సైతం 100కు పైగా పాలస్తీనియన్లను విడిచిపెట్టింది.ప్రస్తుతం విడుదలైన మహి ళా సైనికులను 2023 అక్టోబర్ 7న గాజా సరిహద్దుకు సమీపంలోని వహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి హమాస్ బంధించి తీసుకెళ్లింది.
అప్పటి నుంచి 477 రోజులుగా ఆ మహిళా సైనికులు హమాస్ చెరలోనే ఉన్నారు. కాగా, కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు గాజా నుంచి ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రతిగా ఇజ్రాయెల్ కూడా తమ జైళ్లలో ఉన్న 100 మందికిపైగా పాలస్తీ నియనన్లకు విముక్తి కల్పించి వారిని రెడ్క్రాస్ సంస్థకు అప్పగించింది. కాగా, 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ చెరలో ఉన్న 2,000 మందిని ఇజ్రాయెల్ వదిలిపెట్టనుండగా.. హమాస్ సైతం తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి విముక్తి కల్పించనుంది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ కోత.. రోగికి సర్జరీ నిలిపివేసిన డాక్టర్లు

**చండీగఢ్:** ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఒక రోగికి సర్జరీ చేస్తున్నారు. అయితే విద్యుత్ కోత కారణంగా ఆపరేషన్ థియేటర్లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. దీంతో ఆ రోగికి శస్త్రచికిత్సను డాక్టర్లు నిలిపివేశారు. కరెంట్ తిరిగి వచ్చే వరకు వైద్యులు వేచి ఉన్నారు. దీని గురించి ఒక డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పంజాబ్లోని పాటియాలాలో ఈ సంఘటన జరిగింది. ఇటీవల ప్రభుత్వ రాజీంద్ర ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం ఆపరేషన్ థియేటర్లో ఒక రోగికి ఆపరేషన్ చేశారు. అయితే ఉన్నట్టుండి కరెంట్ పోయింది. దీంతో ఆపరేషన్ థియేటర్లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. విద్యుత్ పరికరాలు కూడా పనిచేయలేదు. ఈ నేపథ్యంలో డాక్టర్లు ఆ రోగికి ఆపరేషన్ నిలిపివేశారు. కరెంట్ రాకకోసం ఎదురుచూశారు.కాగా, ఆ రోగికి ఆపరేషన్ చేస్తున్న బృందంలోని ఒక వైద్యుడు ఆ ప్రభుత్వ ఆసు పత్రిలో నెలకొన్న ఈ దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ఆ రోగికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. దీంతో పంజాబ్లోని ఆప్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లు వెత్తాయి.మరోవైపు పంజాబ్ ఆరోగ్య మంత్రి బల్బీర్ సింగ్ ఈ సంఘటనపై స్పందించారు. ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ బ్యాకప్ వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపారు. విద్యు త్ పునరుద్ధరణ వెంటనే జరిగిందని చెప్పారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
ఆదివారం,
జనవరి 26, 2025
www.sai suryaadaily.com

# రోహిత్ కోసం ఆయుష్ త్యాగం



ఓ మ్యాచ్ లో సెంచరీ బాదితే, ఆ క్రికెటర్ కు కచ్చితంగా తదుపరి మ్యాచ్ లో అవకాశం దక్కే ఛాన్స్ ఉంటుంది. కానీ ఓ ఆటగాడికి మాత్రం అలా జరగలేదు. అతడు సీనియర్ క్రికెటర్ కోసం తన స్థానాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది. అదీనూ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కోసం. రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూకశ్మీర్–ముంబయి మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టు తరఫున ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగాడు. అతడితో పాటు భారత యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఈ జట్టుకే ప్రాతినిథ్యం వహించాడు. రహానె కెప్టెన్సీలో వీరిద్దరు బరిలోకి దిగారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో వీరిద్దరూ రాణించలేకపోయినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పర్వాలేదనిపించారు. ఈ క్రమంలోనే రోహిత్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే తాజాగా ఈ విషయంపై మాట్లాడిన ఆయుష్.. రోహిత్ కోసం ఇష్టంతోనే స్థానం వదులుకున్నట్లు తెలిపాడు. "రోహిత్ శర్మ ఆటను చూస్తూ పెరిగాను. టీవీల్లో అతడి బ్యాటింగ్ ఎంజాయ్ చూశా. ఇప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ఇది చాలా ఆనందంగా ఉంది. నా మెంటార్ తో ఉండటం ఓ ప్రత్యేకమైన అనుభూతి. ఎన్నో విషయాలను నేర్చుకుని ముందుకు వెళ్తాను" అని ఆయుష్ అన్నాడు. ఆయుష్ కెరీర్ లో ఇప్పటి వరకు 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లను ఆడాడు. గతేడాది అక్టోబర్ లో ముంబయి జట్టు తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. రెండు శతకాలు, ఓ అర్థ శతకం, ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 135.50 స్ట్రైక్ రేట్ తో, 65.42 యావరేజ్ తో 458 పరుగులు చేశాడు.

# ఐసీసి 2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ ప్రకటన

- **11 మంది ఆటగాళ్లతో జట్టు జాబితా విడుదల**
- **సారథిగా రోహిత్ శర్మ ఎంపిక**



2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్?ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శనివారం ప్రకటించింది. గతేడాది టీ20 ఫార్మాట్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్లతో జట్టును విడుదల చేసింది. ఈ జట్టుకు వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ రోహిత్ శర్మనే సారథిగా ఎంపికయ్యాడు. రోహిత్ సహా ఈ జట్టులో నలుగురు టీమ్‌ఇండియా ప్లేయర్లకు చోటు దక్కింది. హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్? ఉన్నారు. అయితే ఈ జట్టులో అత్యధికంగా భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు ఉండడం విశేషం. మిగతా ఏ జట్టు నుంచి కూడా ఇద్దరు ఈ జట్టులో చోటు దక్కించుకోలేదు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, జింబాబ్వే, శ్రీలంక, అఫ్గానిస్థాన్? దేశాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది పొట్టి ఫార్మాట్? క్రికెట్?లో రోహిత్ శర్మ అత్యుత్తమంగా రాణించాడు. 11 మ్యాచ్?ల్లో 378 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. ఇక టీ20 వరల్డ్?కప్?లోనూ హిట్?మ్యాన్ అద్భుతంగా ఆడాడు. సూపర్ 8లో ఆస్ట్రేలియాపై 92 పరుగులతో రఫ్ఫాడించాడు. అలాగే టీమ్‌ఇండియా విశ్వవిజేతగా నిలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు.జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ అజామ్, నికోలస్ పూరన్, సికిందర్ రజా, హార్దిక్ పాండ్య, రషీద్ ఖాన్, వానిందు హసరంగ, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

# చెన్నై మ్యాచ్‌కి జట్టులో 2 మార్పులు

**- నితీశ్ రెడ్డి, రింకూలకు దక్కని చోటు**

చెన్నైలో ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టీ20లో టాస్ నెగ్గిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. తొలి టీ20లో నెగ్గిన భారత్ ఈ మ్యాచ్ లోనూ విజయం సాధించి, సిరీస్ లో ఆధిక్యాన్ని 2–0తో చేసుకోవాలని భావిస్తోంది. అయితే పక్కటెముకల నొప్పితో నితీశ్ రెడ్డి టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. రింకూ కూడా గాయంతో దూరమయ్యాడు. వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చారు. ఇక, ఒకరోజు ముందే తుదిజట్టును ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టులో రెండు మార్పులు చేసింది. జాకబ్ బెతెల్ స్థానంలో జేమీ స్మిత్ పేసర్ గస్ అట్కిన్సన్ స్థానంలో బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి తీసుకుంది. పేస్ దళాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకుగాను ఈ మార్పు చేసినట్లు కనిపిస్తోంది. తొలి మ్యాచ్ లో భారీగా పరుగులు సమర్పించుకున్న అట్కిన్సన్ పై అందుకే వేటు వేసింది. పొట్టి ఫార్మాట్లో భారత్ కు అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు ఇరుజట్ల మధ్య



25 మ్యాచ్ లు ఆడగా, 14 టీ20లను భారత్ నెగ్గగా, 11 మ్యాచ్ ల్లో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇక కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో ఆరంభంలో వికెట్ నుంచి లభించిన మద్దతుతో భారత బౌలర్లు రెచ్చిపోయారు. ఫైర్ పవర్ తో కూడిన జోస్ బట్లర్ సేనను కట్టడి చేశారు. ముఖ్యంగా వరుణ్ చక్రవర్తి ప్రత్యర్థి బ్యాటర్లకు కొరకరాని కొయ్యలా మారాడు. మూడు కీలకమైన వికెట్లు తీసి సత్తా చాటాడు. అలాగే ఆరంభంలోనే రెండు వికెట్లు తీసిన అర్షదీప్ సింగ్.. ఇంగ్లాండ్ ను కట్టడి చేశాడు. అలాగే 97 వికెట్లతో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లోనే వంద వికెట్ల మార్కును చేరుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. దీంతో ఈ వంద వికెట్ల క్లబ్బులోకి ప్రవేశించిన తొలి భారత బౌలర్ గా నిలవనున్నాడు. ఇక బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ సమయోచితంగా రాణించాడు. గత కొంతకాలంగా ఏ ఫార్మాట్ అయిన దూకుడైన ఆటతీరుతో వార్తల్లో నిలవడం ఇంగ్లాండ్ కు ఆనవాయితీగా వస్తోంది. ఐదు టీ20ల సిరీస్ కు ముందు ఆ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ ఫియర్లెస్ క్రికెట్ ఆడతామని హెచ్చరికలను భారత జట్టుకు పంపాడు. అయితే కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో మాత్రం ఇంగ్లాండ్ బ్యాటర్లు తేలిపోయారు. బట్లర్ ఫిఫ్టీ చేయడం మినహా మిగతా బ్యాటర్లు రాణించలేకపోయారు. హ్యారీ బ్రూక్ మాత్రమే రెండంకెల స్కోరును చేరగా, మిగతావారు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. దీంతో ఈ మ్యాచ్ లో తమ బ్యాటింగ్ పవర్ ను రుచి చూపించాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. జట్టులో హిట్టర్లకు లోటేం లేదు. లియామ్ లివింగ్ స్టన్, జోస్ బట్లర్, బ్రూక్, డకెట్ తదితర హిటర్లకు లోటేం లేదు. ఇక బౌలింగ్ లో జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, ఆదిల్ రషీద్ లతో పటిష్టంగా ఉంది. ఈ మ్యాచ్ లో నెగ్గి సిరీస్ సమం చేయడంతోపాటు గతేడాది టీ20 ప్రపంచకప్ సెమీస్ లో భారత్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది. భారత్ ప్లేయింగ్ లెవన్ : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్.ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్ : జోస్ బట్లర్ (కెప్టెన్), డకెట్, బ్రూక్, లివింగ్ స్టన్, జేమీ స్మిత్, ఫిల్ సాల్ట్, జేమీ ఒవర్టన్, బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్



# ముంబైకి ఊహించని పరాజయం

- **జమ్మూ కశ్మీర్‌తో తలపడ్డ ముంబై**
- **ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమి**

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024–25లో ముంబైకి ఊహించని పరాజయం ఎదురైంది. జమ్మూ కశ్మీర్‌తో శనివారం ముగిసిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ముంబైకి ఇది రెండో పరాజయం. వరుస విజయాలతో జోరు మీదున్న ముంబైకి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీఎంట్రీ నష్టం చేసింది. అతనితో పాటు స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బరిలోకి దిగడంతో ఫామ్‌లో ఉన్న 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్‌ను పక్కనపెట్టారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ దారుణంగా విఫలమయ్యారు. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జమ్మూ కశ్మీర్ 49 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి గెలుపొందింది.' అంతకు ముందు 274/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ముంబై 290 పరుగులకు ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(135 బంతుల్లో 18 ఫోర్లతో 119) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(136 బంతుల్లో 6 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కానీ జమ్మూ కశ్మీర్ బ్యాటర్లు సమష్టిగా రాణించి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై 120 పరుగులకే కుప్పకూలింది. అనంతరం జమ్మూ కశ్మీర్ 206 పరుగులు చేసి 86 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ఈ ఆధిక్యం ఆ జట్టుకు కలిసొచ్చింది. గ్రూప్‌లో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన ముంబై 3 మ్యాచ్‌లు గెలిచి మరో రెండింటిలో ఓటమిపాలైంది.ఓ మ్యాచ్ డ్రా అయ్యింది. జమ్మూ కశ్మీర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత మాడిసన్ కీస్

2025 ఆస్ట్రేలియా ఓపెన్?లో బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకకు షాక్ తగిలింది. ఈ టోర్నీలో శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్?లో ఆమె ఓడింది. టైటిల్ పోరులో సబలెంకను ఢీ కొట్టిన అమెరికా అమ్మాయి మాడిసన్ కీస్ ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 6–3, 2–6, 7–5 తేడాతో సబలెంకను మట్టికరిపించిన మాడిసన్ కీస్ కెరీర్?లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించింది. ఇది మాడిసన్ కీస్‌కు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఫైనల్లో విజయం ద్వారా మాడిసన్ కీస్.. ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచి కేవలం 26 ఏళ్ల వయసులోనే మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన టెన్నిస్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాలని భావించిన సబలెంక ఆశలపై నీళ్లు చల్లింది.

# ఐసీసీ టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా అర్ష్‌దీప్ సింగ్

వెస్టిండీస్, యూఎస్ఏలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 విజేతగా నిలిచిన భారత్.. ఎన్నో ఏళ్ల కరువుకు స్వస్తి చెప్పింది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. పవర్‌ప్లే, డెత్ బౌలర్‌లలో డేంజరస్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 2024లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా ఐసీసీ అవార్డ్ గెలుచుకున్నాడు. ఐసీసీ పురుషుల టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యాడు. ఈ 25 ఏళ్ల లెఫ్ట్ ఆర్మర్ చాలా కాలంగా అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి ఈ లెఫ్ట్ ఆర్మ్ పేస్ బౌలర్ సామర్థ్యంపై



టీమిండియా చాలా నమ్మకం ఉంచింది. వరుసగా అవకాశాలు ఇస్తూ, ప్రోత్సహి స్తోంది. ముఖ్యంగా పొట్టి ఫార్మాట్‌లో డేంజరస్‌గా మారిన అర్షదీప్.. భారత జట్టుకు కీలక బౌలర్‌గా మారాడు. ఇక 2024 టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ స్థాయి బౌలర్‌గా తనను తాను పూర్తిగా నిరూపి ంచుకున్నాడు. కొత్త బంతితోనూ, పాత బంతితోనూ వికెట్లు తీయడం, ఎలాంటి మైదానాల్లోనైనా సత్త చాట డం అలవాటు చేసుకున్నాడు. కేవలం 18 మ్యాచ్‌లలో 36 వికెట్లు పడగొట్టిన అర్ష్‌దీప్ ఈ ఏడాది %ు%20 ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశాన్ని టైటిల్‌కు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు. క్యాలెండర్ ఇయర్‌లో అర్ష్‌దీప్ కంటే ప్రపంచంలోని నలుగురు ఆటగాళ్లు మాత్రమే ఎక్కువ  వికెట్లు తీశారు. వారిలో సౌదీ అరేబియాకు చెందిన ఉస్మాన్ నజీబ్ (38), శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా (38), యూఏఈకు చెందిన జునైద్ సిద్ధిక్ (40), హాంకాంగ్‌కు చెందిన ఎహ్సాన్ ఖాన్ (46) ముందున్నారు. ఈ బౌలర్లలో, హసరంగ మాత్రమే పూర్తి సభ్య దేశం తరపున అత్యధిక వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ కేవలం 15.31 సగటుతో వికెట్లు తీశాడు. అటు పవర్‌ప్లే, ఇటు డెత్ ఓవర్లలో ప్రధానంగా బౌలింగ్ చేసినప్పటికీ, ఈ సంవత్సరాన్ని 7.49ఎకానమీ రేటుతో ముగించాడు.

ఆదివారం,
జనవరి 26, 2025
సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
సినీ వినోదం





# ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహో జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.



# రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు : నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్విం చింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతు న్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రా యాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# తిరుమలను దర్శించుకున్న నితిన్



టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.



# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడు దల చేశారు. దీనికి 'క్యాప్చుర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకొచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

# మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు

**- బాగానే ఉంది : దిల్‌రాజ్**



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు.



# డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాత గా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియే ట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. యాథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 50150.0, at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.sai suryaadaily.com